


సుల్తాన్ పూర్ ప్రజా ఆశీర్వాద సభలో విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి



## పాల్గొన్న ప్రముఖులు..

ఈ సభలో చేవెళ్ల ఎంపీ జి రంజిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఆయచితం శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కార్తీక్ రెడ్డి, కౌసిక్ రెడ్డి, జెడీటీసీ జంగారెడ్డి, మీర్‌పేట మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా అంద్యానాయక్, తుక్కుగూడ వైస్ చైర్మన్ భవానీ వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు బేర బాలకిషన్, అరవింద్ శర్మ, కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజేందర్, మహేశ్వరం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, మహేందర్ మాదవ్, తుక్కుగూడ బీఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మయ్య, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం

# అభివృద్ధికి పెద్ద పీట

- విజన్ ఉన్న నేత ముఖ్యమంత్రి కేసీఆర్
- ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి
- మహేశ్వరం నియోజక వర్గానికి రూ.రెండు వేల కోట్ల ప్రత్యేక నిధులు
- ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు
- సుల్తాన్‌పూర్ ఆశీర్వాద సభలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి



సుల్తాన్‌పూర్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఇతర బీఆర్ఎస్ నాయకులు

బడంగ్‌పేట, నవంబర్ 23 : తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేస్తున్నారని విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి సుల్తాన్‌పూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు భారీగా జనం తరలివచ్చారు. సుల్తాన్‌పూర్ అంతా జన సంద్రంగా మారింది. ఎక్కడ చూసినా గులాబీ జెండాలు రెప రెపలాడుతూ కనిపించాయి. సీఎం కేసీఆర్ హాజరైన ఈ ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధికి సీఎం కేసీఆర్ రూ. రెండు వేల కోట్ల ప్రత్యేక నిధులు ఇచ్చారు. అడిగిన దానికన్నా.. ఎక్కువ నిధులు కేటాయించిన సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు. తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీలకు, మీర్‌పేట, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్లకు వెయ్యి కోట్ల ప్రత్యేక నిధులు ఇచ్చారు. గడిచిన తొమ్మిన్నరేండ్ల కాలంలో ఎంతో అభివృద్ధి సాధించాం. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి. సీఎం కేసీఆర్ సార్ విజన్‌తో పనిచేస్తున్నారు. అందుకే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నది. విద్యా, వైద్య రంగానికి ప్రాధాన్యతనిచ్చారు. సీఎం కేసీఆర్ సహకారంలో నియోజకవర్గంలో మెడికల్ కళాశాల, 9 జూనియర్, 3 డిగ్రీ, లా కళాశాలలు ఏర్పాటు చేశాం. మెడికల్ కళాశాలతో పాటు 460 పడకల ఆస్పత్రిని కూడా ఏర్పాటు చేయబోతున్నాం. నియోజకవర్గంలో 13 బస్తీ దవాఖానలు, 8 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేశాం. వెయ్యి కోట్లతో బడంగ్‌పేట, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్లతో పాటు జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీలను అభివృద్ధి చేశాం. ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. నియోజకవర్గంలో చెరువులను సుందరీకరణ చేశాం. ట్రంక్ లైన్ ఏర్పాటు చేసి, అవుట్ లేట్ సమస్యను పరిష్కరించాం. మహేశ్వరంలో ఉన్న ఆస్పత్రిని అభివృద్ధి చేశాం. మహేశ్వరం, కందుకూరు మండలాలు, బడంగ్‌పేట, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీలను అందరి సహకారంతో అభివృద్ధి చేశాం. ఇంత అభివృద్ధి చేశాం.. అందువల్లే మరోసారి తనను ఆశీర్వదించాలని కోరుతున్నా. భారీ మెజారిటీతో గెలిపించాలి. మూడోసారి కె.చంద్రశేఖర్ రావు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ప్రజల దీవెనలు ముఖ్యమంత్రిపై ఉండాలి. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి

## సబితమ్మకు భూదేవికి ఉన్నంత ఓపిక

- ఉదయం నుంచి పనిలో నిమగ్నం
- సబితమ్మ గెలుపును ఎవరూ ఆపలేరు
- ఆశీర్వాద సభలో సబితారెడ్డిపై సీఎం కేసీఆర్ ప్రశంసల జల్లు



బడంగ్‌పేట, నవంబర్ 23: విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి భూదేవికి ఉన్నంత ఓపిక ఉన్నదని సీఎం కె.చంద్రశేఖర్ రావు ప్రశంసించారు. ప్రజలతో మమేకమవుతూ.. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రజల కోసం పనిచేస్తున్నారని కొనియాడారు. అలాంటి వ్యక్తి మహేశ్వరం ఎమ్మెల్యే కావడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. ఎప్పుడు చూసినా ప్రజల్లోనే ఉంటున్నారని తెలిపారు. భారీ వర్షాల కారణంగా బడంగ్‌పేట, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీల్లోని ముంపు ప్రాంతాల్లో పర్యటించి.. శాశ్వత పరిష్కారానికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేసిన కృషి మరవలేనిదన్నారు. సబితమ్మ చెప్పడం వల్లే ముంపు ప్రాంతాలకు వెయ్యి కోట్లు కేటాయించామన్నారు. అన్ని ప్రాంతాల ముంపు సమస్య సబితమ్మ ద్వారానే పరిష్కారమయ్యిందని తెలిపారు. ప్రతీ సమస్యను కండ్లకు కట్టినట్టుగా ఫొటోలతో సహా తీసుకొచ్చి వివరించారని, పరిస్థితిని అర్థం చేసుకొని కోట్లాది నిధులు మంజూరు చేశామన్నారు. ఆమె పట్టుపడితే వదిలే సవాల్ లేదన్నారు. కందుకూరు వరకు మెట్రో రైలు తీసుకు రావడానికి ఆమె పాత్ర మరవలేమన్నారు. మంచి పనులు చేస్తున్న సబితా ఇంద్రారెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నియోజక వర్గంలో పట్టుదలతో పనిచేసేవారికి ప్రధాన్యత ఇవ్వాలన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న పట్టణ ప్రాంతాలలో రూ.670 కోట్లతో తాగునీటి సమస్య పరిష్కారానికి ఆమె ఎంతో కృషి చేశారని కొనియాడారు. పహాడీషరీఫ్‌లో ఐటీ పార్కు కావాలని ఆమె కోరిందని, తప్పకుండా ఏర్పాటు చేయిస్తామన్నారు. అనుక్షణం ప్రజలలో ఉంటున్న ఆమెకు పట్టం కట్టాలన్నారు. నియోజక వర్గం అభివృద్ధికి ఎంతో తపన పడుతున్నారన్నారు. ఆమె గెలుపు ఖాయమయ్యిందన్నారు.



సుల్తాన్‌పూర్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన బీఆర్ఎస్ నాయకులు